నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
మంగళవారం | 11 నవంబర్ 2025
పేజీలు 8




## సిఐన్ఆర్ డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవం చేసిన చమర్తి

**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గం సోమవారం రాజంపేట పట్టణం డాక్టర్ గిరిధర్ ఆహ్వానం మేరకు రాజంపేట హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పక్కన సిఎన్ఆర్ డయాగ్నస్టిక్ సెంటర్ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ రాజంపేట నియోజకవర్గంలో ప్రజలకు పలు సేవలను అందుబాటులో ఉంచడం అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## మిట్స్ యూనివర్శిటీలో అట్టహాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

* ముఖ్యఅతిథిగా వుయ్ ఎక్సఎల్ ఎడ్యుకేషన్ లిమిటెడ్ నుండి శ్రీనివాస్ ఆత్మకూరు హాజరు


* విశిష్ట అతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి


* విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని సూచనలు

* అబ్బురపరిచిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు సోమవారం రాత్రి ఫ్రెషర్స్ డే-2025 వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మిట్స్ యూనివర్సిటీలోకి నూతన సభ్యులకు స్వాగతం పలుకుతూ 2025 ఫ్రెషర్స్ డేని ఎంతో ఉత్సాహంగా విద్యార్థులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదుకు చెందిన (వుయ్ ఎక్సఎల్ ఎడ్యుకేషన్ లిమిటెడ్),చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్,కిరణ్ శ్రీనివాస్ ఆత్మకూరు పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథితోపాటు మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్,ఎన్.ద్వారకానాథ్,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డాక్టర్ శ్రీమంత బసు మొదటి సంవత్సర విద్యార్థుల కో-ఆర్డినేటర్ డాక్టర్ చంద్ర మోహన్,డీన్ స్కూల్ ఆఫ్ మేనేజిమెంట్ డాక్టర్ భానుశ్రీ రెడ్డి,డీన్ అకాడెమిక్స్ డాక్టర్

మిగతా 2లో




## పొత్తపి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా



**నందలూరు,మేజర్ న్యూస్:** పొత్తపి గ్రామానికి విచ్చేసిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుకి టిడిపి సీనియర్ నాయకులు మోదుగుల పెంచలయ్యకు పొత్తపి గ్రామస్తులు మరియు తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. నందలూరు మండలం పొత్తపి గ్రామ అభివృద్ధి కి అండగా ఉంటానని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. మూడవ కార్తీక సోమవారం నందలూరు మండలం పొత్తపి గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరైన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కి మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోదుగుల పెంచలయ్యకి ఘన స్వాగతం పలికి వారికి దుశ్యాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించిన గ్రామస్తులు మరియు తెలుగు తమ్ముళ్లు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం మారుమూల గ్రామమైన పొత్తపి గ్రామం చాలా వెనకబడి ఉందని ఆ గ్రామానికి అన్ని విధాల పార్టీ తరఫున

మిగతా 2లో

### అభివృద్ధి చెందిన పట్టణాలకు ధీటుగా

## రాయచోటిని అభివృద్ధి చేశాం

**-సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి అభివృద్ధి చెందిన పట్టణాలకు ధీటుగా రాయచోటిని అభివృద్ధివైపు నడిపించానని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లె మండలం దప్పేపల్లె గ్రామ ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు సురేష్ బాబు,ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి తదితర నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ కుట్రలను బహిర్గతం చేద్దామన్నారు .పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని భరోసా నిచ్చారు. సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని ఆయన కోరారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు పార్టీ కమిటీలన్నింటినీ పూర్తి చేసుకోవాలన్నారు.

మిగతా 2లో



# ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి : పోతుల సాయినాథ్



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన జనసేన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.గ్రామాలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా కృషి చేద్దామని జనసేన పార్టీ తంబళ్లపల్లె నియోజకవర్గం ఇన్చార్జి పోతుల సాయినాథ్ అన్నారు.ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి పోతుల సాయినాథ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సి ఉందన్నారు. అదేవిధంగా గ్రామాలలో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దశగా ముందుకు వెళ్దామని తెలియజేశారు. ఈనెల 13వ తేదీ మదనపల్లి టమోటా మార్కెట్ చైర్మన్ గా ప్రమాణ శ్రీకారం చేస్తున్న జంగాల శివరామ్ ప్రమాణ స్వీకారానికి పిఎసి చైర్మన్ పౌరసరఫరాలు, ఆహారం వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్, రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆరోగ్యం కుటుంబ సంక్షేమం వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొంటున్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి తంబళ్లపల్లె నియోజకవర్గం నుండి ఆరు మండలాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. నియోజకవర్గ సమస్యలపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు వివరిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో 6 మండలాలకు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీలో ఘనంగా ఎంట్రప్రెన్యూర్షిప్ డే

## - ముఖ్యఅతిథులుగా హాజరైన పి.వి హేమంత్ కుమార్,రౌనక్ ముస్తఫా




**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ వారు సోమవారం ఈడి సెల్ మరియు సాక్ వారి ఎంట్రప్రెన్యూర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంట్రప్రెన్యూర్షిప్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా క్విక్ హైర్ ఫౌండర్,పి.వి హేమంత్ కుమార్ మరియు స్కూల్ ఆఫ్ స్టార్ట్అప్స్ విభాగాధిపతి రౌనక్ ముస్తఫా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పి.వి హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఎంటరిప్రెన్యూర్షిప్ అనేది దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన అంశమని,విద్యార్థులు ఉపాధి పొందేవారిగా కాకుండా,ఉపాధి కల్పించే వారిగా ఎదగాలన్నారు.పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ఎంతో సహాయ,సహకారాలను అందిస్తున్నాయని,వాటిని విద్యార్థులు ఏవిధంగా అందిపుచ్చుకోవాలో తెలియజేశారు.ఇప్పటికే ప్రభుత్వ మరియు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో అందుబాటులో ఉన్న జాతీయ (ఎన్.బీఎంఎస్ఎంఈ,కేవి ఐసీఎన్ఎస్ఐసీ, ఎన్ఎస్ఐఈబిడి) పథకాల గురించి తెలియజేశారు.ఆలోచనను రియాలిటీగా మార్చడానికి దృష్టి,వ్యూహం,పట్టుదల మరియు తరచుగా బహుళ రంగాలలో సహకారం అవసరమని,స్పష్టమైన ఫలితంగా మార్చే ఈ ప్రక్రియ ప్రతి పరిశ్రమలో పురోగతిని నడిపిస్తుందన్నారు.అనంతరంస్కూల్ అఫ్ స్టార్ట్అప్స్ విభాగాధిపతి రౌనక్ ముస్తఫా మాట్లాడుతూ స్టార్ట్అప్లు దేశ ఆర్థికాభివృద్ధికి నూతన శక్తి.విద్యార్థులు ఆవిష్కరణాత్మక ఆలోచనలతో ముందుకు రావాలి,వాటిని ప్రాక్టికల్గా అమలు చేయడం నేర్చుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.నూతన ఆలోచన విధానాలు,వ్యాపార అభివృద్ధి వంటి అంశాలపైన పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డీన్ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ డాక్టర్ భానుశ్రీ రెడ్డి,సాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి. రెడ్డి హేమంత్,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కేవీ గీతాదేవి,కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.శిరీష,విద్యార్థులు పాల్గొన్నారు.







# అభివృద్ధి చెందిన పట్టణాలకు ధీటుగా రాయచోటిని అభివృద్ధి చేశాం

(మొదటి పేజీ తరువాయి)

**అన్నమయ్య జిల్లా భవిష్యత్తు ప్రశ్నార్థకం కాకూడదు**

అన్నమయ్య జిల్లా భవిష్యత్తు ప్రశ్నార్థకం కాకూడదని, రాయచోటి ప్రజల కృషితో సాధించిన ఈ జిల్లాను విభజించే ప్రయత్నాలు చేయకూడదని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాయచోటి జిల్లాగా మారుతుందనే మాట ఒకప్పుడు ప్రజల కలల్లో మాత్రమే ఉండేదని గుర్తుచేశారు.ఈ ప్రాంత ప్రజలు వందేళ్లుగా ఎదురుచూసిన కలను 2022 ఏప్రిల్ 4న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆచరణలోకి తెచ్చారన్నారు. ఇది రాయచోటి ప్రజల చరిత్రలో బంగారు అక్షరాలతో నిలిచే ఘట్టం అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు డీఎస్పీ కార్యాలయం కోసం పులివెందుల వరకు వెళ్లి ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఆర్ డి ఓ కోసం కడప కు వెళ్లేవారని, కానీ వైఎస్ జగన్ నాయకత్వంలో మేము ఆర్‌డీఓ, డీఎస్పీ కార్యాలయాలతో పాటు కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలను కూడా రాయచోటికి తీసుకొచ్చామని గుర్తుచేశారు.నంద్యాల, తిరుపతి జిల్లాల సాధన కోసం ప్రజలు ఏళ్ల తరబడి పోరాటాలు చేశారన్నారు. కానీ రాయచోటి జిల్లాను ప్రజా మద్దతుతో, నాయకత్వ ధైర్యంతో సాధించామన్నారు. అలాంటి కష్టార్జితంగా సాధించిన జిల్లాను ఇప్పుడు విభజించాలన్న ఆలోచనే ప్రజల మనసును కలచివేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా భౌగోళికంగా, పరిపాలనా పరంగా ఆదర్శ జిల్లా అని, రాయచోటికి అన్యాయం జరిగే పరిస్థితి తలెత్తకూడదని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లాను యధాస్థితిలో కొనసాగించడం మాత్రమే సముచితం. రాయచోటి గౌరవాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సమిష్టిగా కాపాడుకుందామన్నారు.

**అన్ని వర్గాలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం: హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి**

ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామన్న హామీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయికీ రూపం ఇవ్వలేదని వైఎస్ఆర్ సిపి హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. చదువు పూర్తయిన యువత పెద్ద ఆశలతో ఓటు వేసారు కానీ కూటమి ప్రభుత్వం వారి భవిష్యత్తును, ఆశలను అడియాశలును చేస్తోందన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ1500 ఇస్తామన్నారు. మహిళల విశ్వాసాన్ని వంచించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప మండల అధ్యక్షుడు సిద్దక రామచంద్రా రెడ్డి, బిసి స్టేట్ యూత్ నాయకులు రమేష్, యూత్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి వినయ్ కుమార్ రెడ్డి, నాయకులు సిద్దారెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, ప్రసాద్ రెడ్డి, జయారెడ్డి, ధర్మా రెడ్డి, రవి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, జయచంద్రా రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రంగారెడ్డి, ఓబులేసు, నల్లా యర్రంరెడ్డి, నెర్సుపల్లె యర్రం రెడ్డి,కొండా ప్రసాద్ రెడ్డి,కాలాడి నాగిరెడ్డి,సోషియల్ మీడియా వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర రెడ్డి,గొర్ల వినోద్ కుమార్ రెడ్డి పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పొత్తపి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)సహకరిస్తామని ఆయన తెలియజేశారు. అలాగే గ్రామంలో పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పిల్లలకు సరైన విద్యా బోధన అందించి పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు అంతేకాకుండా మూడవ కార్తీక సోమవారం సందర్భంగా అక్కడ శివాలయం దగ్గర గ్రామస్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొనడం జరిగినది. అనంతరం సోమశిల బ్యాక్ వాటర్ ను పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు పాటించాలని అలాగే విష జ్వరాలు ప్రబలకుండా తగు సూచనలు పాటించాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల టిడిపి అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, కో క్లస్టర్ సర్పంచ్ యానాది, రమణయ్య, శివయ్య, దొరబాబు, భాస్కర్, ఎం రమణయ్య, ఆర్కే చైతన్య, దాము, శ్రీనివాసులు, జి సుధాకర్, ఎస్ మహేశ్వరి, జి భాస్కర్, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



# మిట్స్ యూనివర్శిటీలో అట్టహాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)రామ ఎస్ కుమ్మరగిరి,డాక్టర్ దీపాంకర్ రాయ్,డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తలు తదితరులు జ్యోతి ప్రజ్వలనతో కార్యకమాన్ని ప్రారంభించారు.ముందుగా కార్యకమంలో కిరణ్ శ్రీనివాస్ ఆత్మకూరు మాట్లాడుతూ మీరు ఎంపిక చేసుకున్న కాలేజీ ముఖ్యమని,ఎంచుకున్న కోర్స్ కాదని అన్నారు.ఏ కోర్స్ చేరిన అందులో నూతన టెక్నాలిజీపై అవగాహన పెంచుకోవడమే కాక ప్రపంచంలో జరుగుతున్న నూతన టెక్నాలజీపై పట్టుసాధించాలంటే 10000 గంటలు కేటాయిస్తే ఎటువంటి క్లిష్టమైన లక్ష్యాన్నైనా సాధిస్తారన్నారు. విద్యార్థులకు స్వీయ-క్రమశిక్షణ ఎంతో అవసరమని,ఇవి విజయానికి మూలస్తంభాలన్నారు.ప్రతి విద్యార్థికి ఏకాగ్రత ఎంతో ముఖ్యమన్నారు. సవాళ్లను అధిగమించడం,మీ లక్ష్యాలకు దగ్గరగా మిమ్మల్ని నడిపించేలా కృషిచేస్తుందని ఆయన అన్నారు.అంతర్జాతీయ స్థాయిలో టెక్నాలజీ పరంగా ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని,విదేశీ భాషలను నేర్చుకోవాలన్నారు.యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన భవిష్యత్తు నిర్మించుకోవడం కోసం మన యూనివర్సిటీలోని ఫ్యాకల్టీ యొక్క విజ్ఞానాన్ని తెలివితేటలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రపంచంలో టెక్నికల్ ఇంజనీర్స్‌కు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఇండియా మరియు రష్యా అనుబంధ ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు తెలిపారు.ఫారెన్ లాంగ్వేజెస్ అయిన జపనీస్,ఇటాలియన్ మరియు ఫ్రెంచ్ భాషలను నేర్చుకోవడం ద్వారా ప్రపంచం మిమ్మల్ని గుర్తిస్తుందని తెలిపారు.మైక్రో టాస్కింగ్ అనేది నూతన టెక్నాలజీ భవిష్యత్తులో అభివృద్ధి చెందబోతోందని తెలిపారు.ప్రపంచంలో ఎన్నో దేశాలలో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయని,వాటిని ఉపయోగించడం మరియు నూతన ఆలోచనలతో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఇతర గ్రాడ్యుయేట్స్ కు ఉద్యోగ కల్పించడం వంటి ఆలోచనలు విద్యార్థులకు ఉండాలని,మా యూనివర్సిటీ విద్యార్థులను ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు.నూతన పరిశోధనలు దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు.పరిశోధనల వైపు అధ్యాపకులు మరియు విద్యార్థులు కలిసి పనిచేయాలని ఆయన అన్నారు.విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# అరుంధతి వాడ పాఠశాలను తనిఖీ చేసిన జనసేన నాయకులు



**నందలూరు మేజర్ న్యూస్:** గత వారంలో నందలూరు అరుంధతి వాడలో పాఠశాల సర్పాల నిలయమని ప్రముఖ దినపత్రికలో ప్రచురణ అయినది,.అందులో భాగంగా నందలూరు మండల జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి ఆధ్వర్యంలో జనసేన నాయకులు జనసైనికులు అరుంధతి వాడ లోని పాఠశాలను తనిఖీ చేశారు .ఈ సందర్భంగా జనసేన నాయకులు వారు మాట్లాడుతూ ఈ పాఠశాల ప్రహరి గోడ అన్నమయ్య డ్యాం తెగి వచ్చిన వరదల వల్ల కొట్టుకోపోయింది అని, ఈ పాఠశాలలోని సమస్యపై వైసిపి ప్రభుత్వం అధికారులకు, నాయకులు తెలిపిన అస్సలు పట్టించుకొలేదు. కాని ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో వుంది.ఇక్కడ పాఠశాల ప్రహరీ నిర్మాణం కొరకై సంబంధిత విద్యాశాఖ అధికారులతో మాట్లడతాం అని వారు అన్నారు. ప్రహరి గొడ నిర్మాణం జరిగేలా తమవంతు కృషి చేస్తామని అరుంధతి వాడలోని విద్యార్థుల తల్లిదండ్రులకు హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైస్కూల్ చైర్మన్ ఉపేంద్ర జనసేన నాయకులు డాల, ఎద్దుల నరసింహ, భాస్కర్, హరి, నాగరాజు ,రమేష్, సుధాకర్, తదితరులు జనసైనికులు యువకులు పాల్గొన్నారు

# కార్తీక సోమవారం ఆలయాలలో పూజలు





**సంబేపల్లి మేజర్ న్యూస్ :** కార్తీక మాసం మాసం సందర్భంగా మండల పరిదిలోని గ్రామాలలో వెలసిన శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. సోమవారం ఉదయం నుంచి మహిళలు ఆలయాలలో పూజలు నిర్వహించి దీపాలు వెలిగించారు. శివాలయాలలో అర్చక పూజారులు అభిషేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సంబేపల్లి పశుపతినాద ఆలయంలో మోటకట్ల శివాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. శివయ్యకు పంచామృతంతో అభిషేకం నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. కార్తీక సోమవారం సందర్భంగా శివయ్యను ప్రత్యేకంగా అలంకరించారు. శివ నామ స్మరణలతో ఆలయం మారు మ్రోగింది.

# శ్రీ ప్రత్యూష హైస్కూల్లో ఘనంగా కార్తీక మాస వనభోజనాలు



**పుల్లంపేట, మేజర్ న్యూస్:** ఈరోజు మూడవ కార్తీక సోమవారం సందర్భంగా శ్రీ ప్రత్యూష హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి శ్రీ కనకదుర్గమ్మ తిరుణాల ఆవరణంలో వేడుకగా కార్తీక మాస వనభోజనాలను జరుపుకున్నారు. ముందుగా అమ్మవారి విగ్రహాన్ని తయారు చేసి కలశంతో శివపార్వతులను ప్రతిష్టించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించారు. పిల్లలు వేషధారణలతో హాజరయ్యారు. పిల్లలకు అల్పాహారమును అందించారు. ఆర్గనైజర్స్ వాకచర్ల రవీంద్రబాబు, నూకల రాధ లు మాట్లాడుతూ ఈ వేడుకలను మా పాఠశాల నందు ఘనంగా నిర్వహించడం మా పూర్వజన్మ సుకృతం అని కొనియాడారు. ఈ వేడుకలకు ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్, హెడ్మాస్టర్ గంజి సుబ్బ నరసింహులు మరియు ఉపాధ్యాయులు నాగలక్ష్మి, మహబూబ్బి, నందిని, శ్రావణి, రెడ్డమ్మ, రజిని, దివ్య, బాబి, నిషిత, నీలవేణి, సరళమ్మ మొదలగువారు పాల్గొన్నారు.




# పిపిపి విధానంతో నిరుపేద విద్యార్థులకు వైద్యవిద్య అందని ద్రాక్షే

**- మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శ**

**- జగన్మోహన్ రెడ్డి పాలనలోనే విద్య వైద్యానికి ప్రాధాన్యత**

**- వైకాపా రాష్ట్ర కార్యనిర్వాక కమిటీ సభ్యురాలు షమీమ్ అస్లాం**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వైద్య విద్యను,పేదలకు వైద్యాన్ని దూరం చేయడానికే కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని తీసుకు వచ్చిందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శించారు.సోమవారం మదనపల్లి పట్టణం 17వ వార్డు దేవలం వీధిలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యనిర్వాక కమిటీ సభ్యురాలు షమీమ్ అస్లాం ఆధ్వర్యంలో రచ్చబండ కోటిసంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి,నియోజకవర్గ పరిశీలకులు అనీషా రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి,పలువురు కౌన్సిలర్లు, శారదా రెడ్డి,వైయస్సార్సీపి నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వ పాలనలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఎపికి జగన్ మోహన్ రెడ్డి తీసుకువస్తే,వైద్య విద్యను,పేదలకు వైద్యాన్ని దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రైవేటుకు అప్పగిస్తోందని విమర్శించారు.దీంతోనే ప్రభుత్వానికి పేదల ఆరోగ్యం వైద్య విద్య పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజలు గుర్తించాలని కోరారు.కోట్ల రూపాయల ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకోవడం దుర్మార్గమన్నారు.వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యనిర్వాహ కమిటీ సభ్యురాలు షమీమ్ అస్లాం మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు.ఈ విధానాన్ని వైఎస్ఆర్సిపి వ్యతిరేకిస్తూ ప్రజల్లో అవగాహన పెంచి కోటి సంతకాల ఉద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఇందుకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ఇస్తూ కోటి సంతకాలు ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు.మదనపల్లెకు మెడికల్ కళాశాలను గత ప్రభుత్వం తీసుకువస్తే ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేటుకు అప్పగించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. మదనపల్లె మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈశ్వర్,నాయక్,పాల్ చంద్ర శేఖర్,ఇర్ఫాన్ ఖాన్,ఖాజా,రాజేష్,శ్రీనివాసులు,రామిశెట్టి శివయ్య, సుగుణ ఆంజనేయులు,వైఎస్ఆర్సిపి నాయకులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్,శారదా రెడ్డి,నాగమణి,అమ్మాజాన్,షమ, శ్యామల, మంజుల కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సీఎంని కలిసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి



**నందలూరు మేజర్ న్యూస్:** సోమవారం సచివాలయంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి విద్యార్థి నాయకుల ముసుగు వేసుకొని గంజాయి వ్యాపారం చేస్తుంటే కనీసం వారిని వైసీపీ నుండి సస్పెండ్ కూడా చేయలేదన్నారు అంతేకాక వైసీపీ విద్యార్థి విభాగం నాయకులతో సమావేశం వైఎస్ జగన్ ఏర్పాటుచేసి రాష్ట్రంలో విద్యార్థి, యువతను గంజాయి మత్తు కు అలవాటు చేసే ఉద్దేశంతో వైసిపి విద్యార్థి విభాగానికి ట్రైనింగ్ ఇస్తున్నారు అన్నారు వారిపై నిఘా పెట్టాలని తెలియజేశామన్నారు రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాలు కు అలవాటు పడితే జరిగే నష్టాలపై విద్యార్థి, యువతలో చైతన్యం కలిగించేందుకు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలియజేశామన్నారు

# మదనపల్లె జిల్లా కేంద్రానికి మదనపల్లె పేరునే కొనసాగించాలి

**- కులసంఘాలు ప్రముఖుల పేర్లు పెట్టాలనడం సహేతుకం కాదు**

**- టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** నూతనంగా ఏర్పాటు కాబోతున్న మదనపల్లి జిల్లా కేంద్రానికి మదనపల్లి పేరునే కొనసాగించాలని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.సోమవారం మదనపల్లె పట్టణం,నిమ్మనపల్లి కూడలిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి మదనపల్లికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.అప్పట్లోనే మదనపల్లిలో సబ్ కలెక్టర్ కార్యాలయం,సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం ఉండేవన్నారు.ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆరోగ్యవర్గం మెడికల్ సెంటర్,అనిబిసెంట్ ఏర్పాటు చేసిన వంద సంవత్సరాల చరిత్ర కలిగిన బీటీ కళాశాల ఈ ప్రాంతానికి తలమానికంగా ఉన్నాయన్నారు.గత వైసిపి ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో మదనపల్లెకు అన్యాయం చేసిందని,అప్పట్లో మదనపల్లి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ,వామపక్షాలు,ప్రజా సంఘాలు మదనపల్లి జిల్లా కోసం ఉద్యమించాయని గుర్తు చేశారు.అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు జిల్లాల పునర్విభజనపై మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసిందన్నారు.మంత్రివర్గ ఉపసంఘం మదనపల్లి జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో ఇక్కడి ప్రజల దశాబ్దాల కల నెరవేరినట్లు అయిందన్నారు.అయితే మదనపల్లి జిల్లా ఏర్పాటుకు సానుకూల సంకేతాలు రావడంతో పలు కుల సంఘాలు వారి కులానికి చెందిన ప్రసిద్ధిగాంచిన వారి పేర్లు పెట్టాలని తీసుకొస్తున్నారన్నారు. ముఖ్యంగా విద్యా సంఘాలు,విద్యావేత్తలు రవీంద్రనాథ్ ఠాగూర్,అనిబిసెంట్,జిడ్డు కృష్ణమూర్తి పేరు పెట్టాలని,బలిజ సంఘం నాయకులు శ్రీకృష్ణదేవరాయలు,ముస్లిం మైనార్టీ నాయకులు టిప్పు సుల్తాన్,రెడ్డి సంఘాల నాయకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి,కురబ సంఘం నాయకులు కనకదాస,వడ్డెర సంఘం నాయకులు వడ్డెర ఓబన్న,రజక సంఘం నాయకులు చాకలి ఐలమ్మ,పాలఏకరి సంఘం నాయకులు మర్యాద రామన్న,బీసీ సంఘాలు జ్యోతిరావు పూలే,వైశ్య సంఘాలు వారు టంగుటూరి గోపాలకృష్ణ,కమ్యూనిస్టులు సీతారామయ్య పేర్లు పెట్టాలని ఇలా ఎవరికి వారు తమకు తోచిన పేర్లను మదనపల్లి జిల్లాకు నామకరణ చేయాలనడం సహేతుకం కాదన్నారు.ఒక కులానికి చెందిన ప్రముఖ వ్యక్తి పేరు మదనపల్లి జిల్లాకు పెడితే సమస్యలు తలెత్తే అవకాశం ఉందని,కావున అందరికీ ఆమోదయోగ్యమైన మదనపల్లి జిల్లాకు మదనపల్లి పేరునే కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గండికోట గణేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# వంద శాతం ఫలితాల సాధనకు ప్రణాళికా బద్దంగా కృషి చేయాలి

- విజయపథంను పటిష్టంగా అమలు పరచాలి
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- కేజీబీవీ ప్రిన్సిపల్స్ సమావేశంలో రాష్ట్ర సంచాలకులు దేవానంద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ) రాష్ట్ర సంచాలకులు డి.దేవానంద్ రెడ్డి సూచించారు. అన్నమయ్య జిల్లాలోని 22 కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపల్స్ తో సోమవారం ఉదయం డైట్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పదోతరగతి, ఇంటర్ ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణతను సాధించేందుకు జూలై 15 నుంచే విజయ పథం కార్యక్రమాన్ని ప్రారంభించామని దాన్ని పటిష్టంగా అమలు చేయవలసిన బాధ్యత ప్రిన్సిపల్స్ పై ఉందన్నారు. గతంలో పరీక్షలకు ముందు మాత్రమే ప్రత్యేక తరగతులు నిర్వహించేవారని, ప్రస్తుతం మాత్రం సంవత్సరం ప్రారంభం నుంచే రోజువారీ పరీక్షలు, ఉదయం నుండి రాత్రి పది గంటల వరకు స్టడీ అవర్స్ వంటి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని వివరించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ముఖ్యమైన పాఠ్యాంశాలను ప్రత్యేకంగా బోధించాలన్నారు. వారు కూడా ఉత్తీర్ణులు అయ్యే విధంగా చూడాలన్నారు. అంతేకాక భవిష్యత్తులో కూడా ఉత్తమ ఫలితాలు సాధించడానికి పదో తరగతి నుంచే కాకుండా ఆరవ తరగతి నుంచే కనీస సామర్థ్యాలు సాధించే విధంగా బోధన చేసి పునాది బలంగా ఉండేలా చూడాలని ఆయన సూచించారు. ఇందుకోసం ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతిభగల విద్యార్థులను మరింత ప్రోత్సహించి షైనింగ్ స్టార్ అవార్డ్స్ సాధించే దిశగా పనిచేయాలన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు వారంలో ఒకరోజు పదో తరగతి పాఠ్యాంశాలను బోధించి వాటిపై పరీక్ష పెట్టాలన్నారు. దాంతో వచ్చే ఏడాది పదో తరగతిలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించే అవకాశం ఉందన్నారు. పాఠశాలల్లో క్రమం తప్పకుండా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. పిచ్చి మొక్కలు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భోజనం వండేటప్పుడు, వడ్డించేటప్పుడు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. త్వరలో అన్ని పాఠశాలల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి వాటి ద్వారా జిల్లా, రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో సుబ్రహ్మణ్యం, స్పోర్ట్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, జిసిడిఓ సుమతి, అసిస్టెంట్ జిసిడిఓ యశోద, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు చంద్రశేఖర్, జనార్ధన్, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిడిసి నిర్వహకురాలు రమణమ్మ మృతి బాధాకరం

- బిడిసి సంఘం నాయకులు ఎన్.శ్రీధర్,సభ్యులు నివాళి
- రమణమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా మదనపల్లి నెహ్రూ మున్సిపల్ పాఠశాల నందు బిడిసి నిర్వహకురాలిగా పనిచేస్తున్న రమణమ్మ ఈనెల 3వ తేదీన అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ నేపథ్యంలో సోమవారం బిడిసి సంఘం నాయకులు ఎన్.శ్రీధర్ చిత్తూరు జిల్లాలోని బిడిసి సిబ్బంది రమణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా రమణమ్మ కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. విధి నిర్వహణలో రమణమ్మ ఎంతో నిబద్ధతో పనిచేశారని, బిడిసికి ఆమె విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. అనంతరం గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి మాట్లాడుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ మంచికి మారుపేరుగా నిలిచిన రమణమ్మ మృతి చెందడం దురదృష్టకరమన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా బిడిసికి ఎంపికైన ఆమె సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.మునిరత్నం,మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# భువనేశ్వరి శ్యామలాంబసోమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

సామాన్యుడిలా క్యూ లైన్‌లో అన్నదానానికి వెళ్లిన ఎమ్మెల్యే



**చిట్వేలి మేజర్‌న్యూస్** : చిట్వేలి మండల కేంద్రం లోనిశ్రీ భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయాన్ని ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, నాయకులతో చిట్వేలి మండలజనసేన నాయకులు మాదాసు నరసింహ, మద్దూరి మన్మధ,కలిసి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ మర్యాదలతో ఆలయ నిర్వహకులు సమ్మెట వీరాంజనేయ రాజు, బొంతల శివ నాగేశ్వరరావు, దంపతులు, నాయుని గోపాల్, ఎమ్మెల్యే కి ఆహ్వానం పలికారు. ఆలయంలో ప్రత్యేక అలంకారంలో ఉన్న స్వామి అమ్మవార్లకు ఎమ్మెల్యే, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి ఆశీర్వచనం అందజేశారు. పలువురు ప్రముఖులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, మాట్లాడుతూ సుమారు 600 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయం చిట్వేలి నడిబొడ్డున ఉండడం మండల ప్రజలు చేసుకున్న పుణ్యఫలం అన్నారు. మట్లి రాజులు కాలంలో ఆలయ నిర్మాణంలో అప్పటిలో బ్రహ్మ సూత్రం ఉన్న శివలింగాన్ని ప్రతిష్టించడం చిట్వేలు చేసుకున్న పుణ్యఫలం అన్నారు. అనంతరం అన్నదానం జరుగుతున్న వద్దకు వెళ్లి సామాన్యుడిలా ఎమ్మెల్యే క్యూ లైన్ లో వెళ్లి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆయనతో పాటుపలువురునాయకులువెళ్లారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ పార్వతీ దేవి సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం బొమ్మవరం గ్రామం నందు మూడవ కార్తీక సోమవారం శుభసందర్భంగా ఆలయ కమిటీ వారు, ప్రజలు ఆహ్వానం మేరకు శ్రీ పార్వతీ దేవి సమేత రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొనిన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు తీర్థప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "అందెశ్రీ" మరణ వార్తతో హుటాహుటిన హైదరాబాద్ చేరిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ :** హైదరాబాద్ మహా నగరంలో ప్రముఖ రచయిత "అందెశ్రీ" 10-11-2025వ తేది సోమవారం నాడు ఆకస్మికంగా మృతి చెందగా వారి మరణ వార్త విన్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు హుటాహుటిన హైదరాబాద్ కు చేరుకొని వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బత్యాల వారి కుటుంబసభ్యుల్ని పరామర్శించే సమయంలో వారి సతీమణి బాధతో అన్నా మీ మిత్రున్ని కోల్పోయారు కదా అన్న అంటూ వారి భర్త పార్థివదేహం వైపు చూస్తూ మీ సార్ వచ్చారు లేవండి అంటూ రోదించారు. వారి కుటుంబసభ్యులను ఓదార్చే సమయంలో నా మనస్సు చెలించిపోయింది. ఈ సందర్భంగాబత్యాలఅందెశ్రీ గురించి మాట్లాడుతూ ఆయన నాకు మంచి ఆప్తుడని ఆయన రచయితగా ఎన్నో పురస్కారాలు, పలు డాక్టరేట్లు కూడా అందుకున్నారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి, లోక్ నాయక్ పురస్కారాన్ని కూడా అందుకున్న గొప్ప వ్యక్తి అలాంటి వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం, ఆయన లేని లోటు ఎవరు తీర్చలేనిది ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నాను, ఈ కార్యక్రమంలో ఆయన ఆప్తులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి పోల్ వాల్ట్ పోటీలకు మండల విద్యార్థుల ఎంపిక

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి పోల్ వాల్ట్ పోటీలకు మండల విద్యార్థులు ఎంపికయ్యారు. తిరుపతిలో జరిగిన జిల్లాస్థాయి పోల్ వాల్ట్ పోటీల్లో బి.కొత్తకోట గురుకుల పాఠశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి రెడ్డెప్ప,పదో తరగతి విద్యార్థి జగదీష్ పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. దీంతో వినుకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వీరు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.ప్రసాద్ మాట్లాడుతూ పోల్ వాల్ట్ రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. మా పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధనతోపాటు క్రీడలలో ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోల్ వాల్ట్ పోటీలలో సదరు విద్యార్థులు రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. సదరు విద్యార్థులను పి.డి.వెంకట శివప్రసాద్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.



# ఉర్దూ పాఠశాల నిర్మాణం కోసం నాయకులను మొహరించిన ముస్లిం మహిళలు

### ఎమ్మెల్యేకి వినతి పత్రం అందించిన ముస్లింలు - ముస్లింలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** చిట్వేలి జెండామాను వీధిలో తరతరాలుగా చుట్టూ నివసిస్తున్న ముస్లిం కుటుంబాల ఉపయోగించుకునేలా గతంలో మరుగుదొడ్లు నిర్మించడం జరిగింది అది కాలక్రమేనా నిరుపయోగంగా మారడం చేత ఆ స్థలాన్ని ఉర్దూ పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రం నిర్మిస్తే ముస్లిం సమాజ అభివృద్ధి బాగుంటుందనే ఉద్దేశంతో 2018 వ సంవత్సరంలో 300కు పైగా నివసిస్తున్నా ముస్లిం కుటుంబాల ప్రజలు పంచాయతీ వారికి విన్నవించుకోవడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి తీర్మానం చేసి ఆమోదం కూడా వ్యక్తం చేసి సర్వ శిక్ష అభియాన్ వారికి పాఠశాల నిర్మాణం కొరకు వినియోగించుకోగలరని రెజల్యూషన్ జారీ చేయడం జరిగింది.పంచాయతీ వారి సానుకూల స్పందనకు సంతోషం వ్యక్తం చేసి నిధులు మంజూరు అవుతాయి అనే ఆశలతో ముస్లిం కుటుంబాలు ఎదురుచూస్తూ వస్తున్నారు, ఇంతలోనే ఆ స్థలంలో పంచాయతీ వారు ఇతర కట్టడాలు చేయడానికి ఆ ప్రదేశాన్ని శుభ్రపరచడం చుట్టూ నివసిస్తున్న ముస్లిం కుటుంబాలకు నిరాశపరిచింది. ముస్లిం సంక్షేమ సంఘాలు కలిసి రెండు రోజుల క్రితం సదరు స్థలంలో ఉర్దూ పాఠశాల/ అంగన్వాడి ,కేంద్రం నిర్మాణానికి సహకరించి ముస్లిం సమాజ ఉన్నతికి తోడ్పడాలని రిప్రజెంటేషన్ గ్రామపంచాయతీ వారికి ఎమ్మార్వోకి మరియు ఎండిఓకి వినతి పత్రం అందించడం జరిగింది. ఈరోజు సంఘటనా స్థలానికి వచ్చిన నాయకులను చుట్టూ ఉన్న ముస్లిం సోదరులు! మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు గుమికూడి సుమారు 150 కుటుంబాలు చుట్టూ నివసిస్తున్న ఈ ప్రదేశంలో ఉర్దూ పాఠశాల మరియు అంగన్వాడి కేంద్ర నిర్మాణం కాని చేపడితే అభివృద్ధి బాగుంటుందని పక్కన ఉన్న మదరసాలో 110 మంది విద్యార్థినిలు 70 మంది విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వస్తున్నారని, అదేవిధంగా ఉర్దూ పాఠశాలకు 80 మందికి పైగా విద్యార్థులు వచ్చే అవకాశం ఉందని, నాయకులు దృష్టికి తీసుకొచ్చారు .భవిష్యత్తులో పదవ తరగతి వరకు కూడా నిర్మించే అవకాశాలు మెండుగా ఉంటాయని, చాలా మంది పేద కుటుంబాలు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న రోడ్డులో విపరీత వేగంతో వెళ్లే వాహనాల ట్రాఫిక్ కు భయపడి కాలి బాటన తమ చిన్నారులను ప్రస్తుతం దూరంగా ఉన్న పాఠశాలకు పంపించుకోలేక, ఫీజుల భారం మోయలేని పరిస్థితిలో ఉన్నా కూడా నానా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు పాఠశాలలకు వ్యాన్ లలో పంపిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు స్థలాన్ని సందర్శించిన టిడిపి నాయకులు గుత్తి నరసింహ, ఉప్పలపాటి శివశంకర్ రాజు, జనసేన నాయకులు మాదాసు నరసింహ ,జరిగిన విషయాలను కూలంకుషంగా పరిశీలించి వీలైనంత త్వరలో నిధులు మంజూరు అయ్యేలా చేసి ఆ ప్రదేశంలో పాఠశాల నిర్మాణం చేపట్టి ముస్లిం కుటుంబాల విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటు అందిస్తామని, తమ కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధి కొరకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తారని, గతంలో చెప్పిన మాట ప్రకారం చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవం చేసిన విధంగా ముస్లింల కొరకు షాది ఖానా సంపూర్ణంగా పూర్తి చేసి, అదేవిధంగా ఈద్గా మైదానంలో ఇరుకుగా ఉన్న ప్రార్థనా మందిరాన్ని విస్తరింప చేయడానికి కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలియజేశారు. తదనంతరం కార్తీక సోమవారం, సందర్భంగా శివాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ని ముస్లిం సోదరులు కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ, ముస్లింలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు , సహకరిస్తామని అధికారులతో మాట్లాడి పూర్తి స్థాయిలో సహకారం అందేలా చూస్తామని వెల్లడించారు. నాయకులు, త్వరితగతిన పనులు చేపడతామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,మరియు నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ,లకు ముస్లిం కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన మైనార్టీ నాయకులు రియాజ్, మద్దూరి మన్మధ, ముస్లిం మైనార్టీ సోదరు లు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయండి

### ఒంటిమిట్ట వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు టక్కోలి శివారెడ్డి



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** వైయస్సార్సీపి హయాంలో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 12న బుధవారం రాజంపేటలో నిర్వహించబోయే ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో గల వైయస్సార్ విగ్రహం వద్ద రాజంపేటలో చేయబోయే ప్రజా ఉద్యమానికి సంబంధించిన గోడపత్రాలను ఆయన ఒంటిమిట్ట నాయకులకు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రాజంపేట ఆర్డీవో కార్యాలయం వరకు సాగే ఈ ప్రజా ఉద్యమానికి ప్రజలు, వైఎస్ఆర్సిపి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు కదలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరువ శివ నారాయణ, ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ రఫీ, వైఎస్ఆర్సిపి నాయకులు మేకపాటి నందకిషోర్ రెడ్డి, కుండ్ల ఓబుల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పన్నెల చంద్ర, నరసారెడ్డి, గురు మోహన్ రాజు, మాధవరెడ్డి, జై చంద్రారెడ్డి, ప్రభాకర్ రాజు, మురళి, నాగార్జున రాజు, ముస్లిం మైనారిటీ నాయకులు జాకీర్ హుస్సేన్, షేక్ తాజూర్ , కత్తి శివ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి

### - సినీ నటుడు ఆలీ సూచనలు



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** భారతదేశ అభివృద్ధి యువత ధ్యేయం కావాలని ప్రముఖ సినీ నటుడు ఆలీ అన్నారు. కడపలో జరిగిన అమీన్ పీర్ పెద్దదర్గా ఉత్సవాలకు హాజరైన సినీ నటుడు ఆలీని పీలేరు నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని,భారతదేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పాలన్నారు. సర్వమతాల సమాహారంగా విరాజిల్లుతున్న మన దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ చేయూత నివ్వాలని ,ముఖ్యంగా సామరస్యాన్ని,సోదరభావాన్ని అలవర్చుకోవాలన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామం ప్రపంచ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుందని,నాటి జాతీయ నాయకుల కలలు,ఆశయాలను సాఫల్యం చేసే దిశగా యువత నడుచుకోవాలన్నారు. దేశాభివృద్ధిలో యువత,విద్యార్థుల పాత్ర కీలకమైనదని, యువత తలుచుకుంటే ఏది అసాధ్యం కాదన్నారు. పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా,రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,కేంద్ర ఉక్కు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అలీ భాయ్,నాయకులు ఆబీద్,కాలేషా, జాకీర్, అమిన్‌పీర్,సమీ,ఇమ్రాన్,యూసుఫ్,హరిప్రసాద్ రెడ్డి,రమణ,మణి పాల్గొన్నారు

# పీలేరులో "నాన్న డైరీ" చిత్ర నిర్మాణం ప్రారంభం



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాపీలేరులో "నాన్న డైరీ" చిత్ర నిర్మాణం ప్రారంభమైంది. సోమవారం మండలంలోని అగ్రహారం శ్రీఅష్టలక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజా కార్యక్రమంతో పాటు చిత్రంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న "ఆల్ ది బెస్ట్" ఖాదర్ డైలాగ్ కు నిర్మాత కోటి పాలకుంట క్లాప్ ఇచ్చి సినిమా చిత్రీకరణ ఆరంభించారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబ జీవితం నేపథ్యంతో తండ్రీ కొడుకుల ఎమోషనల్ సెంటిమెంట్ కథాంశంతో "నాన్న డైరీ" టైటిల్ కు ప్రతి పేజీ వెనక ఓ కన్నీటిగాథ సబ్ టైటిల్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. మరో మూడు రోజుల్లో పీలేరుపరిసరప్రాంతాల్లో చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఉంటుందనిమీడియాకుతెలియజేశారు. ముఖ్యంగా పీలేరు ప్రాంత కళాకారులను ప్రోత్సహిస్తూ నటీనటులుగా ఈ చిత్రంలో అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. ఈ చిత్రానికి ఆనంద్ తంగేళ్ల కథ, మాటలు సమకూర్చగా సురేష్ గండికోట స్క్రీన్ ప్లే, దర్శకత్వం, సుహేల్ సహ దర్శకత్వం, ఫజరుల్లా సహాయ దర్శకత్వం, ఎఆర్ రాఖి కెమెరా, తిలక్ నాయక్ ఎడిటింగ్ అందిస్తున్నారు. ఈ చిత్రంలో టైటిల్ రోల్‌లో 'ఆల్ ది బెస్ట్' ఖాదర్, కథానాయకుడిగా చాను, కథానాయికగా సనా, ఇతర పాత్రల్లో బాబ్జాన్, తరిగొండ రాధాకృష్ణ, జాఫర్,



ప్రశాంతి, ఆరాధ్య, నీలిమ, జాఫర్, రామకృష్ణ, హర్షద్, గోపివాసు, ఎంఎన్ నాయుడు, తదితరులు నటించనున్నారు. ఈ కార్యక్రమానికి "ది బ్రెయిన్" సినిమా నిర్మాత, హీరో జయచంద్ర నాయుడు, "ఇదిఎంత కథ" సినిమా హీరో జగదీష్, రచయిత, కళాకారుడు కటారి రామయ్య, మాజీ ఎంపిటిసి భాను ప్రకాష్ రెడ్డి, నీలిమారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు పలువురు స్థానిక నటీనటులు కూడా పాల్గొన్నారు.

# మల్లయ్య సన్నిధిలో కల్పనా రెడ్డి...

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మల్లయ్య కొండలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మహా శివుని సన్నిధిలో టిడిపి మాజీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి కార్తీక పౌర్ణమి నోము నోచుకున్నారు. సోమవారం ఆమె మల్లయ్య కొండకు నియోజకవర్గంలోని టిడిపి నాయకుల భారీ వాహన శ్రేణితో కలిసి మల్లయ్య కొండ చేరుకుని మహా శివునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం నిర్వహించి మహిళలతో సాదాసీదాగా గౌరీ మాత కార్తీక్ నోము నోచుకున్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రజలు మల్లయ్య కొండ మహాశివుని కరుణాకటాక్షాలతో పాడి పంటలు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కొండపై అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం గౌరీ ఆలయం, భగీరథ, వీరన్న గెవి, వెలుగు మల్లమ్మ ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొలకలచెరువు ఆమె స్వగృహంలో తంబళ్లపల్లె నియోజకవర్గం ఆరు మండలాలకు చెందిన మండల స్థాయి టిడిపి నాయకులు,



కార్యకర్తలతో ముచ్చటించారు. ఆమె వెంట తులసీదర్ నాయుడు,డేరంగుల చంద్ర, ఆనంద నాయుడు, మదన్ మోహన్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున, భాస్కర్, నియోజవర్గంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఆర్టీసీ కండక్టర్ మృతి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని రేణుమాకుల పల్లి పంచాయతీ మిట్టమాలపల్లికు చెందిన జి రెడ్డప్ప చిత్తూరు ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహి స్తున్నాడు. సోమవారంతెల్లవారుజామున8 గంటల ప్రాంతంలో రెడ్డప్పకు గుం డెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటినస్థానికప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రెడ్డప్ప మృతి చెందాడు. ఆయన మృతితో రేణుమాకులపల్లి పంచాయతీలో విషాదఛాయలు ఉన్నాయి. మంగళవారం మిట్టమాలపల్లిలో రెడ్డప్ప దహన క్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఘనంగా శివ పార్వతుల కళ్యాణం



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ పరిధిలో గల కుమ్మరపల్లి గ్రామం నందు పురాతన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం నందు సోమవారం కార్తీక మాసంలో మూడవది కావడం తో గ్రామంలో శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో మూడవ సోమవారం %వ% కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది అని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఉదయం10గంటలనుండి కల్యాణ కార్యక్రమం ప్రారంభించారు భారీగా మహిళా భక్తులు హాజరై స్వామి వారి కల్యాణం వీక్షించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. సాయంకాలం శివ పార్వతులగ్రామోత్సవం జరిగింది. ఈ గ్రామోత్సవం నందు కోలాటం ప్రత్యేక ఆకర్షణగాఅలరించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఐవిఆర్ఎస్ కాల్స్‌కు టిడిపి కార్యకర్తలు స్పందించండి

చప్పిడి రమేష్ నాయుడు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నిక కోసం టిడిపి అధిష్టానం నిర్వహిస్తున్న ఐ వి ఆర్ ఎస్ కాల్స్ కు మండల టిడిపి కార్యకర్తలు కాల్స్‌ను లిఫ్ట్ చేసి స్పందించాలని చప్పిడి రమేష్ నాయుడుతెలిపారు. ఈసందర్భంగా తెలియ జేస్తూటిడిపిఅధిష్టానం నిర్వహిస్తున్న ఐవిఆర్ఎస్ కాల్స్‌కి స్పందించాలని అలాగే మండల ప్రజలకు సేవ చేసేందుకు మండల అభివృద్ధికి తోడ్పడడానికి అవకాశం ఇవ్వాలని తెలిపారు.

# పీలేరుకు చెందిన కవి జలకనూరి మురళీధర్ రాజు పద్య కవితా పోటీలలో "ప్రతిభా పురస్కారము

**పీలేరు మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీలు 2025నరసరావుపేట. పల్నాడుజిల్లా నరసారావుపేట ఆదివారం సాయంత్రం రాష్ట్రస్థాయి ఉపాధ్యాయుల సాంస్కృతిక పోటీలు పల్నాడు బాలోత్సవం ఆధ్వర్యంలో ఏకపాత్రాభినయాలు, జానపద నృత్యాలు, కవితలు, దేశభక్తి గీతాలు,పద్యాలుమొదలగు పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా" పద్య కవిత పఠన " విభాగంలో పాల్గొన్న ఉపాధ్యాయులో పీలేరుకు చెందిన జలకనూరి మురళీధర్‌రాజు పద్య కవితా పోటీలలో తన ప్రతిభను చాటి నందులకు నిర్వాహకుల చేత "ప్రతిభా పురస్కారము"ను అందు కున్నారు. ఈయనతోపాటు యర్రా వారి పాలెం మండలంనకు చెందిన ఉపాధ్యాయుడు బసవరాజు నాగరాజు మాయల పకీరు ఏకపాత్రాభినయంచేసి అలరించారు.



# పేదరిక నిర్మూలన,దేశ ప్రజల ఆర్థిక భద్రతే ప్రధాని మోడీ లక్ష్యం




– బిజెపి రాయలసీమ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పేదరిక నిర్మూలన,దేశ ప్రజల పొదుపు వారి యొక్క ఆర్థిక భద్రతే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని స్వదేశీ వస్తువులను కొనుగోలుచేసి దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని భారతీయ జనతా పార్టీ రాయలసీమ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ పై స్పందిస్తూ మొదట జీఎస్టిపై కొత్త సంస్కరణలను తీసుకొచ్చిన మోడీకి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రజా ప్రయోజనార్ధం పన్నులో మార్పులు చేపట్టడం శుభపరిణామమన్నారు. నూతన జీఎస్టీ విధానం వల్ల బడుగు, బలహీన, మహిళా, రైతాంగ, యువత మరియు మగతరగతి ప్రజలకు లబ్ధిచేకూరేలా 99 శాతం వస్తువుల కొనుగోల పై ఐదు శాతం కన్నా తక్కువగా పన్ను తగ్గించడం జరిగిందని గుర్తు చేశారు. తద్వారా సామాన్యులకు ఆర్థిక భారం తగ్గి ప్రతి ఏటా కుటుంబానికి సుమారు రూ. 15 వేలు ఆదాయం చేకూరుతుందన్నారు. దీని ద్వారా దేశంతో పాటు ప్రతి ప్రాంతం త్వరగా వృద్ధి చెందుతాయన్నారు. ప్రతి చిన్న వ్యాపారస్తులకు మేలు జరిగేలా ఎంఎస్ఎంఈ సబ్సిడీతో కూడిన రుణాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను కొనుగోలు, విక్రయాలు జరపాలని కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు

# 13న జరిగే ఏఎంసి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరండి

– ఏఎంసి డైరెక్టర్ బర్నేపల్లి సంధ్యారాణి రవికుమార్ పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఈనెల 13వ తేదీ అనగా గురువారం జరిగే మదనపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి బిజెపి,జనసేన,టిడిపి నాయకులు తరలిరావాలని డైరెక్టర్ బర్నేపల్లి సంధ్యారాణి రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ నీరుగట్టువారి పల్లిలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగే ఈ ప్రమాణ స్వీకారోత్సవానిక మంత్రులు సత్యకుమార్ యాదవ్,నాదెండ్ల మనోహర్,మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డిలతో కూటమి పార్టీలకి చెందిన ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ఏపి అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. ప్రజల రాజధాని అమరావతి,ఏపీ జీవనాడి పోలవరం పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. దీంతో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనిస్తోందని కొనియాడారు. అదేవిధంగా మదనపల్లె జిల్లా ఏర్పాటుకి మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలపడంతో ఇక్కడ ప్రజల ఆకాంక్ష నెరవేరబోతోందని హర్షం వ్యక్తం చేశారు. తనను మార్కెట్ కమిటీ డైరెక్టరుగా నియమించినందుకు బిజెపి అధిష్టానానికి,కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం,టమోటా రైతుల శ్రేయస్సు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.

# టిఐసిఆర్‌పిలకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ న్యాచురల్ ఫామింగ్‌ఆధ్వర్యంలో ఐదు రోజుల సుదీర్ఘ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రకృతి వ్యవసాయ విస్తరణ, గ్రామ స్థాయిలో రైతుల అవగాహన పెంపు మరియు సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా నిర్వహించబడుతోంది. శిక్షణ ప్రారంభ నాడు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి విజయ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత మరియు భవిష్యత్తులో రైతుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడంలో దీని పాత్రపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందగలరు. భూమి సారం కాపాడుతూనే పర్యా వరణాన్ని సంరక్షించుకోవచ్చు అని తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ మాట్లాడుతూ టి ఐసిఆర్‌పిలు గ్రామస్థాయిలో రైతులకు మార్గదర్శకులుగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఐసిఆర్‌పి తమ పరిధిలో ప్రకృతి వ్యవసాయం ప్రాచుర్యానికి కృషి చేయాలని, రైతులలో సేంద్రియ పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే జీవామృతం, బీజామృతం, ధవజీవామృతం వంటి ప్రయోజనాలను వివరించారు. అదే విధంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట మోహన్ మాట్లాడుతూ ఐసిఆర్‌పిలు చేపట్టాల్సిన విధులు, బాధ్యతలుఅత్యంతకీలకమనిపేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ సూత్రాలను రైతుల వద్దకుచేర్చడం,రైతులసమస్యలనుగుర్తించి పరిష్కార మార్గాలనుసూచించడంవంటిఅంశాల్లో ఐసిఆర్‌పిలు ప్రధాన పాత్ర పోషించాలని తెలిపారు. అంతేకాక, ఆయన ప్రకృతి వ్యవసాయ ప్రయోజనాలను వివరించారు. రసాయన రహిత పద్ధతుల ద్వారా భూమి సారం కాపాడడం, పంటల నాణ్యత పెంచడం,పర్యావరణ పరిరక్షణ, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం వంటి అంశాలనుప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండలస్థాయిసిబ్బంది,టిఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను సంతృప్తి స్థాయిలో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత సమ యంలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతతో కూడిన పరిష్కార మార్గం చూపేలా అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాల న్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్నవి, సంక్లిష్టమైన అర్జీలను అలాగే వదిలిపెట్టకుండా నిర్ణయా త్మకమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తు లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంతృప్తి స్థాయిలో వేగవంతంగా, నాణ్యతతో, బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా ప్రజా సమస్యలపరిష్కార వేదిక అర్జీలను పరిష్కరించాలని తెలిపారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావుస్నాక్స్,వాటర్‌బాటిల్స్,టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారి వారికి వివిధ రకాలఅర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడి సర్వేయర్ భరత్ కుమార్,జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, డ్వామా పిడి వెంకటరత్నం, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ హాస్పిటల్లో అనాధ రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం ధర్మపురం నివాసి అయిన పెదమల్లి. వరలక్ష్మి అను నేను మొలలు ఆపరేషన్ ప్రైవేట్ హాస్పిటల్లో చేసుకున్నాను 14 రోజుల తర్వాత ఇంజక్షన్ వేపించుకోమన్నారు నాకు డబ్బులు పెట్టుకుండే స్తోమత లేక గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్తే అక్కడ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బ్రహ్మకుమారి మా మీద అసభ్యకరంగా ప్రవర్తించడం జరిగింది. హాస్పిటల్ నుంచి బయటకు పో అని బెదిరించింది. నువ్వు ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకో పో అని మమ్మల్ని బెదిరించడం జరిగింది. మా పబ్లిక్ సర్వీస్ చెయ్యవలసిన డాక్టర్ ఇలా ప్రవర్తించడం చాలా బాధగా అని పించింది.



ఆమెతో పాటు ఇంకో డాక్టర్ కూర్చొని మీటింగ్ పెట్టుకుంటున్నారు. అక్కడ ఉన్న సునీత, సరళ స్లీపర్ తో వచ్చిన పబ్లిక్ కి ఇంజెక్షనలు వేపించడం మరియు సెలైన్లు పెట్టడం మరియు బ్రహ్మకుమారి బయట ప్రైవేట్ హాస్పిటల్ నడు పుతూ ప్రజలను బాధపెడుతుంది. గవర్నమింట్ వోస్పిటల్లో అసలు ఉండదు. ఇలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలి నైట్‌డ్యూటీకి అసలు రాదు. ఉదయం 9 గంటలకు వచ్చి 11 గంటలకు హాస్పిటల్ నుంచి వెళ్ళిపోతుంది. తరువాత 12 కి వచ్చి 1కి వెళ్ళి పోతుంది. రాత్రిపూట డ్యూటీకి వాళ్ల భర్త రమేష్ ని విధులకు పంపుతుంది. ఆమె భర్త రమేష్ కు అసలు ఏ సంబంధం ఉందని ఇన్ని అరాచకలు జరుగుతుంటే ఎవరుపట్టించుకోవడంలేదనిమేము ఈరోజు అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేసి బ్రహ్మకుమరి డాక్టర్ మీద చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను అని తెలపడం జరిగినది.

# ఆస్తిలో వాటా అడిగినందుకు కొడుకును హత్య చేయించిన కసాయి తల్లి

**– జయప్రకాష్ రెడ్డి హత్య కేసులో ఏడుగురు నిందితుల అరెస్ట్ – వివరాలు వెల్లడించిన బి.కొత్తకోట సిఐ గోపాల్ రెడ్డి**

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ఆస్తి కోసం కన్న కొడుకునే హతమార్చింది ఓ కసాయి తల్లి. అన్నమయ్య జిల్లాలో సంచలనం రేకెత్తించిన విద్యార్థి జయప్రకాశ్ రెడ్డి హత్య కేసును పోలీసులు ఛేదించారు.ఈ కేసులో నిందితులను బి.కొత్తకోట పోలీసులు అరెస్టు చేశారు.అరెస్టుకు సంబంధించి సీఐ గోపాల్ రెడ్డి సోమవారం సాయంత్రం పోలీస్ స్టేషన్లో మీడియాకు వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.కొత్తకోట మండలంలో గుడిసివారిపల్లెకు చెందిన లేట్ వెంకటశివారెడ్డి కొడుకు జయప్రకాశ్ రెడ్డి (23) ఆస్తి,ఇతర సమస్యలతో తన కన్నతల్లి శ్యామలమ్మ (41)ను వేధించాడని మరో 7 మంది కిరాయిలతో ఆమె పథకం ప్రకారం కొడుకును హత్య చేయించినట్లు దర్యాప్తులో తేలింది అన్నారు.ఈ నేపథ్యంలో సాంకేతిక ఆధారాలతో హత్యకు పాల్పడిన శ్యామలమ్మ సహా మరో ఏడుగురు



కిరాయి హంతకులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన నిందితుల్లో గుడిసివారిపల్లెకు చెందిన వెంకట శివారెడ్డి భార్య శ్యామలమ్మ (41),పీటీఎం మండలం నాగన్న కోట, కట్టకింద వడ్డిపల్లికి చెందిన మహేష్ (32),ములకలచెరువు మండలం రామానాయుడు కోటకు చెందిన గీతల భాను ప్రకాష్,మొలకలచెరువు వినాయక నగర్ లో ఉండే పసుపులేటి సాయిగణేష్,ములకలచెరువు కు చెందిన చందనమాల ఆకాష్,సత్యసాయి జిల్లా తనకల్లు మండలం,మార్పురివారి పల్లికి చెందిన పసల కిరణ్,తనకల్లు మండలం బొంతలవారిపల్లి హరిప్రసాద్ అరెస్టయిన నిందితుల్లో ఉన్నారు.

# అరవింద రెడ్డి పుట్టినరోజు వేళ వెలుగు సంస్థలో అన్నదానం

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మడకశిర మాజీ ఎమ్మెల్యే వై.టి ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ వై.పి.ఉష రాణి కుమార్తె డాక్టర్ అరవింద రెడ్డి పుట్టినరోజుని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని అమ్మచెరువుమిట్ట వద్ద గల వెలుగు ప్రత్యేక పాఠశాల,వెలుగు వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.బెంగుళూరు నందు విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సతీష్ రెడ్డి,సతీమణి డాక్టర్ అరవింద రెడ్డి జన్మదినం ప్రతి సంవత్సరం వెలుగు ప్రత్యేక పాఠశాల మరియు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం అనవాయితీ.ఈ సంవత్సరం కూడా తన పుట్టినరోజుని ఇక్కడ జరుపుకుంటూ అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఇందులో భాగంగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయగా దివ్యాంగులు,వృద్ధులు అరవింద రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం దివ్యాంగులకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి



పండ్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,సోషల్ వర్కర్ యం.గీత,వార్డెన్ స్వీటీ, సిబ్బంది, చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.

# మదనపల్లెకు శ్రీకృష్ణ దేవరాయల జిల్లాగా నామకరణం చేయాలి

**– కాపులు,బలిజల ఆకాంక్షను ప్రభుత్వం గుర్తించాలి – రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ విజ్ఞప్తి**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నూతనంగా ఏర్పాటు కాబోతున్న మదనపల్లి జిల్లాకు కాపు, బలిజల ఆకాంక్ష మేరకు శ్రీ కృష్ణ దేవరాయల జిల్లాగా నామకరణం చేయాలని రాజకీయాలకి అతీతంగా బలిజ సంఘాల నాయకులు ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేశారు.సోమవారం రాయల్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి నాయకులు వై.ఎస్.మునిరత్నం ,జింకా వెంకటా చలపతి,మునిగోపాల కృష్ణ, ధన లక్ష్మి,జయరామ్,జనసేన రాయల్ గణి,పసుపులేటి వరప్రసాద్,సువారపు చంద్రశేఖర్,జనసేన అర్జున్, రెడ్డెమ్మ, వినోద్, చంద్ర,శివ,వేమన్న, శ్రీదేవి,వేమ నారాయణ వెంకటేష్,కొండయ్య,చిన్నారెడ్డిలు హాజర య్యారు.ఈ సందర్భంగా రేగడి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలుగు జాతికి వన్నె తెచ్చిన గొప్ప చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు అని గుర్తుచేశారు.బలిజల ఓట్లు కావాలంటే మిగిలిన జిల్లాలకు ఎలా ప్రాధాన్యతనిస్తూ నాయకులు పేర్లు



ఎలా పెట్టారో,అదేవిధంగా మదనపల్లి జిల్లాకు బౌగోళికంగా ఉన్న నేపథ్యాన్ని గుర్తించి,కూటమి ప్రభుత్వంలోని టిడిపి,జనసేన,బిజెపి పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.గొప్ప చక్రవర్తి పేరుతో మదనపల్లి జిల్లాకు మరింత ఖ్యాతి పెరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం పలువురు బలిజ సంఘం నాయకులు మాట్లాడుతూ నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా మదనపల్లి జిల్లా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మదనపల్లి ఆసియాఖండంలోనేఅతిపెద్దరెవెన్యూ డివిజనుగాను కొనసాగిందన్నారు.శ్రీ కృష్ణ దేవరాయుల కాలంలో, తెలుగు బాషతోపాటు మత సామరస్యానికి, ఆలయాలకు,వ్యవసాయం,సాగునిటీ సంరక్షణ, మహిళలు సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారని పేర్కొన్నారు .చరిత్ర మరిచి పోకుండా శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండడానికి మదనపల్లి జిల్లా పేరు శ్రీకృష్ణ దేవరాయల జిల్లాగా నామకరణం చేయటానికి రాజకీయాలకతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున బలిజ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోటిసంతకాల సేకరణలో అంకమ్మనగర్‌లో ఇంటింటికి వెళ్లి సంతకాలు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు స్థానిక అంకమ్మ నగర్‌లో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 17 మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేస్తున్నందుకు కూటమి సర్కారుపై నిరసనగా కోటి సంతకాల కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని అంకమ్మ నగర్ లో ఇంటింటికి వెళ్లి సంతకాలు సేకరిస్తున్న కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, స్థానిక ఎంపిటిసి యు పుష్పలత, యనమాల చైతన్య మొదలగు వైసిపి నాయకులు పాల్గొనడం జరిగినది.

# ఎంపీడీఓ సుజాతకు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండల పరిధిలోని గంగా పేరూరు పంచాయతీ లోని గంగా పేరూరు హరిజనవాడ కాలనీ గ్రామ స్తుల సమస్యలు పరిష్కరించాలని అ కాలనీ గ్రామస్టులు సిపిఎం మండల కార్యదర్శి కోనేటి నరసయ్యతో కలసి ఎంపీడీఓ సుజాత కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తు లు మాట్లాడుతూ గ్రామస్టులు త్రాగు నీరు కోసం ఒక కిలోమీటరు దూరానికి వెళ్లి బిందె లతో నీటిని తెచ్చుకోవల వస్తుందని దీని కారణం గా తాము రోజు వేళే కూలి పనికి వెళ్ళ లేకున్నాము అని గ్రామస్తులు.ఆవేదనతెలియచేసున్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సీజే గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ దళితుడా చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు భారతదేశ సుప్రీంకోర్టు సీజే గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ సుండుపల్లి మండల కేంద్రంలో మండల ఎంఆర్పిఎస్ నాయకులు హలో దళితుడ చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల నాయకులు తెలియజేస్తూ ఈనెల 17వ తేదీన ఢిల్లీలో జరిగే దళితుల ఆత్మగౌరా నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సుండుపల్లి మండలంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద హలో దళితుల చలో ఢిల్లీ పోస్టర్ని విడుదల చేశామని తెలిపారు. అలాగే సుప్రీం కోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. అనంతరం ఈ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నాగేశ్వర మాదిగ మాట్లాడుతూ దళితులు ఐఏఎస్ అయినా,ఐపీఎస్ అయినా,దేశానికి రాష్ట్రపతి అయినా వివక్ష వినడం లేదని తెలిపారు నాయిమూర్తిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గడ్డం నాగులేసు మాదిగ, ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు వీర నాగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ యువ నాయకులు బాలిపోగు వెంకటేష్, మంద రమేష్, గడ్డం కుమార్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.



# సెల్ఫోన్ టవర్ ఉంది.. సిగ్నల్ ఎక్కడ...?

- చిట్వేలిలో 20రోజులుగా పని చెయ్యని బి.ఎస్. ఎన్.ఎల్
- కార్యాలయాల్లో ఇంటర్ నెట్ రాక ప్రజలకు అందని సేవలు




**చిట్వేలి, మేజర్ న్యూస్ :** ప్రపంచం 5జి, 6జి ,అంటూ సమాచార సాంకేతిక వ్యవస్థలో ముందుకు దూసుకుపోతున్న నేటిరోజుల్లో మొబైల్ సిగ్నల్ అందక ఇబ్బంది పడున్నారు అంటే ఆశ్చర్యానికి గురికావాల్సిందే.. ఇది మరెక్కడో కాదండీ...మన చిట్వేలి ,మండల హెడ్ క్వార్టర్స్ లో ప్రభుత్వ కార్యాలయ సముదాయానికి అతి చేరువలో బి.ఎస్. ఎన్. ఎల్ టవర్ ఉంది, సొంత కార్యాలయం ఉంది కానీ అక్కడ పని చేసే సిబ్బంది లేరు, ఉండరు. దీనివల్ల అక్కడ ఉన్న టవర్‌కి విద్యుత్ సరఫరా తదితర సాంకేతిక అవసరాలు అందుతున్నాయా లేదా అని పట్టించు కునే నాధుడు లేక మండల ప్రజలకు బి. ఎస్. ఎన్.ఎల్ సేవలు అందడం లేదు. మరో విషయం ఏమంటే ప్రభుత్వ కార్యాలయాలకు బి.ఎస్.ఎన్ ఎల్ బ్రాడ్ బ్యాండ్ నెట్ కనెక్షన్ తీసుకున్నా, అది కూడా పనిచేయని కారణంగా కార్యాలయాలకు వివిధ సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు సిబ్బంది తమ మొబైల్ డేటా ఉపయోగించి సేవలను అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్రాడ్ బ్యాండ్ పనిచేసినా పని చేయకపోయినా నెలకు బ్రాడ్ బ్యాండ్‌కు చెల్లించాల్సిన బిల్లు మాత్రం కట్టాల్సిందే.. చాలా వరకు ప్రభుత్వ ఉద్యోగులు బి.ఎస్.ఎన్.ఎల్ సిమ్ వాడటం వల్ల ప్రభుత్వ సేవలలో భాగంగా వచ్చే ఓటిపి లు రాక అవస్థలు పడుతున్నారు. లక్షల రూపాయలతో నిర్మించిన బి.ఎస్. ఎన్.ఎల్ కార్యాలయం విష కీటకాలకు, అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రం కాకమునుపే సంబంధిత అధికారులు చర్యలను తీసుకొని మండల ప్రజలకు బి.ఎస్. ఎన్.ఎల్ సేవలను అందుబాటులోనికి తెచ్చేలా కృషి చేస్తారని మండల ప్రజలు కోరుతున్నారు.

# హత్యలు,దోపిడీ కేసుల్లో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అరెస్ట్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో హత్యలు,దోపిడీలు,ఎర్రచందనం,గంజాయి,స్మగ్లింగ్ వంటి 18 కేసుల్లో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ గా ఉన్న హంతకుడు సుల్తానుతోపాటు అతడి ముఠాను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి,డిఎస్పీ మహీంద్ర ఆదేశాలతో ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మదనపల్లె పట్టణం, దేవళం వీధికి చెందిన సుల్తాన్,రబ్బాని, సాదిక్, ఆసిఫ్,మౌలాలు ఆగస్టు15న అంగళ్లులో కూలీపని చేసుకుంటూ జీవనం సాగించే వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన యువకుడు షేక్ ఖదీర్ ను హత్య చేసి 16వ తేదీన మదనపల్లె మండలం, సీటీఎం రైల్వే ట్రాక్ పై పడేశారు.దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ఎస్పీ ఆదేశాల మేరకు మూడు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు సాగించారు.గంజాయి సరఫరా నేపథ్యంలో వెస్ట్ బెంగాల్ యువకుడు ఖదీర్ ను సుల్తాన్ అతని ముఠా సభ్యులురబ్బాని, సాదిక్, ఆసిఫ్, మౌలాలు అత్యంత దారుణంగా కొట్టి చంపారని దర్యాప్తులో తేలడంతో వారిని అరెస్ట్ చేశారు.వీరితో పాటుహత్యసమయంలోఉపయోగించిన ఇతియోస్ కారును సీజ్ చేశారు. సుల్తాన్ పై పీడీ యాక్ట్ సిఫారసు : సుదీర్ఘ నేర చరిత్ర కలిగి, హత్యలు, దోపిడీలు,స్మగ్లింగ్, ఎర్రచందనం, గంజాయి వంటి 18 కేసుల్లో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ గా ఉన్న సుల్తాన్ పై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు ఎస్పీకి సిఫారసు చేస్తున్నట్లు డీఎస్పీ మహేంద్ర తెలిపారు.

# భవిష్యత్ తరాల కోసం మెడికల్ కాలేజీల కోసం పోరాడుదాం

- పిలుపునిచ్చిన అన్నమయ్య జిల్లా పరిశీలకులు సురేష్ బాబు
- రచ్చబండ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, యువ నాయకులు మదన్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు అజంతారాణి



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలంలో నిర్వహించిన పొలిమేర పల్లి, చిన్న గొల్లపల్లి, మడితాడు, సుండుపల్లి రాయవరం గ్రామపంచా యతీలో మండల కన్వీనర్ రామ స్వామి రెడ్డి అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా పరిశీలకులు సురేష్ బాబు, రాజంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు మదన్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు అజంతారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ 17 మెడికల్ కాలేజీలే కాకుండా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన బినాములైన ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని ఉద్దేశంతో ఉన్నాడని అందుకోసం మనమందరం కలిసి భావితరాల భవిష్యత్తు కోసం పోరాటం చేయాలని ప్రజలను ఉద్దేశించి అన్నారు. అలాగే దిగ్వంత నేత రాజశేఖర్ రెడ్డి 108,104 సర్వీసులు ప్రవేశపెట్టి రైతు ప్రజలకు సేవలు అందించే విధంగా చేశాడని అలాగే జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లా కేంద్రంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను క్యాన్సర్ హాస్పిటల్ ను నిర్మించి ప్రజల అభ్యుదయం కోసం కృషి చేశాడని కొనియాడారు. అనంతరం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసనసభ సభ్యులు అమర్నాథరెడ్డి రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు మదన్ రెడ్డి,ఉపాధ్యక్షురాలు అజంతా రాణిలు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని సమిష్టి కృషితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పార్టీ కమిటీ చేసుకోవాలన్నారు ఎన్నికల ముందు నిరుద్యోగవితకు నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ ఇప్పటివరకు నెరవేర్చలేదని కూటమి ప్రభుత్వం వారి భవిష్యత్తును ఆశలను అడియాశలు చేస్తుందన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు హయాంలో రాష్ట్రానికి ఒక మెడికల్స్ కళాశాలను కూడా తీసుకురాలేక పోయారని జగనయాములో 17 మెడికల్ కాలేజీలను తీసుకొస్తే వాటిని ప్రైవేట్ పరం చేసేందుకు చంద్రబాబు నాయుడు కుట్టలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. అనంతరం వైయస్సార్సీపి ప్రజా ఉద్యమంపోస్టులను ఆవిష్కరించారు. వైయస్సార్సీపీ నాయకులకు రాయవరం గ్రామంలో ఘన స్వాగతం : రాయవరం గ్రామపంచాయతీ లో నిర్వహించిన రచ్చ బండ కార్యక్రమానికి విచ్చేసిన అన్నమయ్య జిల్లా పరిశీలకులు సురేష్ బాబుకు, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి, నియోజవర్గ యువ నాయకులు మదన్ రెడ్డికి, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు అజంత రాణి, మండల రామ స్వామి రెడ్డిలకు కు రాయవరం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు రమేష్ బాబు, ఎక్స్ ఎంపీటీసీ రషీద్ భాష, సయ్యద్ రషీద్,పవన్ కుమార్ లు అలాగే కార్యకర్తలు అభిమానులు, బాణ సంచా లను పేలుస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామ స్వామి రెడ్డి, జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు ఆరం రెడ్డి లు మాట్లాడుతూ ఇంతటి అభిమానాన్ని చూపిం చిన రాయవరం గ్రామపంచా యతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనాయకులుఎప్పుడుఅండదండలుగా ఉంటా రని అలాగే గ్రామ కమిటీలో కూడా ఉత్సాహం చూపించి చురుగ్గా పనిచేసే రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్తా చూపిం చాలని తెలిపారు. అనంతరం ఎక్స్ ఎంపీటీసీ రషీద్ మాట్లాడుతూ రచ్చబండ కార్యక్రమానికి విచ్చేసిన వైఎస్ఆర్సిపి జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్,రాష్ట్రబూత్‌కమిటీ ప్రధాన కార్యదర్శి రెహమాన్ ఖాన్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర నాయక్ చౌహన్, వైఎస్ ఆర్టియుసి అధ్యక్షుడు బెల్లం సంజీవరెడ్డి, మైనార్టీ నాయకుడు రహీం భాష, మండల యూత్ కన్వీనర్ చీనేపల్లి బాబురెడ్డి, ఎంపీటీసీ లు నసీమా బాను, ఎక్స్ ఎంపీటీసీ చంద్రనాయక్, రాయవరం వైఎస్ఆర్సిపి నాయకులు జానీభాష, పవన్ కుమార్, సాయి, శివ, ప్రవీణ్, ఎంపీటీసీలు, సర్పంచ్ రామా జయచంద్ర, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ కానిస్టేబుల్ అన్న

నిజాయితీ చాటుకున్న అగ్నిమాపక హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యం



**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట అగ్నిమాపక కేంద్రంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సుబ్రమణ్యం తన నిజాయితీని చాటుకున్నారు. ఈనెల 8 వ తేదీ ఏడిపి బ్యాంక్‌కు సంబంధించిన ఏటీఎంలో డబ్బు డ్రా చేసుకునేందుకు వెళ్ళాడు. అయితే ఎటిఎం మిషన్‌లో 10,500 నగదు బయటకు వచ్చివున్న విషయాన్ని గుర్తించాడు. ఎటిఎం, బయట ఎవరు లేకపోవడంతో ఆ నగదును తీసుకుని తనవద్ద ఉంచుకున్నాడు. శని, ఆదివారాలు సెలవు కావడంతో సోమవారం బ్యాంక్ మేనేజర్‌కు డబ్బు అప్పచెప్పారు. బ్యాంక్‌మేనేజర్ సీసీ పుటేజీలను పరిశీలించారు.ఆనగదుఓ మహిళకు చెందినదిగాగుర్తించి కానిస్టేబుల్ సుబ్రమణ్యం చేతులమీదుగాఆ మహిళకు డబ్బులు అందచేశారు హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం ను పలువురు అభినందించారు

# దయగలవారు నా బిడ్డ ప్రాణాలను కాపాడండి





**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం స్థానిక మంగంపేటలో నివాసం ఉంటున్న మోడి ప్రతిభ, మోడి పూర్ణిమ అయిన నా కుమార్తెకు హెపటైటీస్ వ్యాధి సోకి లివర్ చెడిపోయింది ఇందులకు వైద్యులు నా కుమార్తెకు లివర్ మార్పిడి అనగా లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయాలని వైద్యులు తెలిపారు. నా లివర్ పాపకు సరిపోలేదని తెలిపారు నా తమ్ముడు లివర్ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు ఇందులకు 25 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది అని డబ్బులు సిద్ధం చేసుకోవాలని డాక్టర్ చెప్పారు. నేను నిరుపేదను నా బిడ్డ చికిత్స కోసం వారం రోజుల నుండి ఐసీయూలో ఉన్నందున సుమారు ఇప్పటికి ఆరు లక్షల రూపాయలు అప్పు చేసి పెట్టాను ఇప్పుడు చికిత్సకి కోలుకోలేదు లివర్ మార్చాలని వైద్యులు తెలిపారు. కనుక నా బిడ్డ ప్రాణాలను కాపాడుకొనుటకు నా వద్ద డబ్బులు లేవు దాతలు ఎవరైనా ముందుకువచ్చి నాకు సహాయం చేసి నా బిడ్డ ప్రాణాలను కాపాడవలసినదిగా ప్రతి ఒక్కరిని పేరు పేరున వేడుకుంటున్నాను నాకు సహాయం ఫోన్ పేలో సహాయం చేయాలని అనుకున్న వారు నా నెంబర్ కు ఫోన్ పే చెయ్యాలని మనవి నా ఫోన్ పే నెంబర్ 7674922276 దాతలు దయగలవారు సహాయం చేయవలసిందిగా వేడుకొన్నారు.

# ఒంటిమిట్ట శివాలయాల్లో కార్తీక సోమవారం సందర్భంగా పోటెత్తిన భక్తజనం

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** మండలకేంద్రమైనఒంటిమిట్టలో కార్తీక మూడవ సోమవారం సందర్భంగా శివాలయాల్లో శివ నామ స్మరణతో మారు మ్రోగి పోయాయి.మహిళాభక్తులుఅధికసంఖ్యలోపాల్గొనికాయకర్పూరా లుసమర్పించారు. ఒంటిమిట్ట మండలంలోని కుడుమలూరు శివాలయంలోఒంటి మిట్ట చెరువుకట్టమీదశివాలయంలోనూ అంతేకాకుండా మురుకుండాశ్రమ్ శివాలయాల్లోభక్తులువేలదిగా పాల్గొని శివ నామ స్మరణతో మారుమోగి పోయాయి.



# రోడ్డుపై ఏపీఐఐసీ భూముల రైతులు ఆందోళన

**- కడప-మదనపల్లి హైవే దిగ్బంధం - పోలీసుల జోక్యంతో శాంతించిన రైతులు**



**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం రెడ్డికోట వద్ద ప్రభుత్వ ఏపీఐఐసి గుర్తించిన భూముల్లో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన కు అధికారులు తరలి వెళ్లారు. విషయం తెలుసుకున్న రైతులు తమ భూములను లాక్కుంటున్నారని కడప-మదనపల్లి హైవే రోడ్డుపై అడ్డంగా బైఠాయించి రెవెన్యూ అధికారులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుమారు గంటన్నర పాటు ట్రాఫిక్ స్తంభించి వందలాది వాహనాలు నిలిచి పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తంబళ్లపల్లి మండలం రెడ్డి కోట ప్రధాన హైవే పక్కన ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణానికి స్థానిక రెవిన్యూ అధికారులు ఏపీఐఐసీ అధికారులకు సర్వే నెంబర్లు 906, 907,908లో 20.981 ఎకరాల ప్రభుత్వ భూమిగా గుర్తించి కేటాయించారు. గత నెల రోజుల క్రితమే ఈ ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ కేటాయించిన భూములలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. అప్పట్లోనే ఆ భూములు సాగు చేసుకుంటున్న వెనుకబడిన, దళిత రైతులు అధికారులను నిలదీయగా అధికారులు రికార్డుల లో ఈ భూమి మీ పేర్లతో లేదని తేల్చి చెప్పడంతో వారు అప్పట్లోనే ఆందోళనకు దిగారు. రైతులు తాము గత 50 ఏళ్లుగా ఈ భూములు సాగు చేసుకుంటున్నామని ఈ భూములే మాకు జీవనాధారం అని ఈ భూములు కోల్పోతే మాకు ఆత్మహత్య శరణ్యమని తేల్చి చెప్పారు. ఈ విషయమై బాధిత రైతులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు సైతం చేశారు. అయితే సోమవారం ఏపీఐఐసీ అధికారులతో బాటు తాసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, మండల డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, ఏవో థామస్ రాజా, ఐకెపి ఎపిఎం గంగాధర్ అధికారులు భూముల వద్దకు చేరుకున్నారు. బాధిత రైతులు హైవే రోడ్డుపైనే అధికారులతో వాగ్వివాదానికి దిగి రోడ్డుకు అడ్డంగా తమ ద్విచక్ర వాహనాలు ఉంచి బైటాయించి ఆందోళనకు దిగడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా కొందరు యువకులు పెట్రోల్ పోసుకొని అంటించుకోవడానికి ప్రయత్నించగా ప్రజలుఅడ్డుకొనిలాక్కున్నారు. తమకు దశాబ్దాలుగా జీవనాధారమైన భూములకు రికార్డులు లేవని రెవిన్యూ అధికారులు చెప్పడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సుమారు గంటకు పైగా హైవే పై రైతుల ఆందోళన తో వందలాది వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోయింది. విషయం తెలుసుకున్న తంబళ్లపల్లె ఏఎస్ఐ నజీర్ భాష హుటాహుటిన తన సిబ్బందితో రైతులు ఆందోళన వద్దకు చేరుకొని రైతులు, అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి అధికారులు సహకరిస్తారని ఒప్పించి నిరసన కార్యక్రమాన్ని శాంతింప చేశారు. సమస్యసద్దుమనగడంతోట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన వాహన చోదకులు, అధికారులతో పాటు పోలీసులుఊపిరిపీల్చుకున్నారు. ఈ ట్రాఫిక్‌లో చిన్నమండెం సీఎం ప్రోగ్రాం బందోబస్తు వెళ్తున్న మదనపల్లె పోలీస్ వాహనం నిలిచిపోవడం కొసమెరుపు. రైతులువిలేకరులతోమాట్లాడుతూ మాకు జీవనాధారంగా ఉన్న భూములను స్వాధీనం చేసుకోవాలని చూస్తే ఆందోళన ఉధృతం చేస్తామని వెంటనే రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కార్తీక మాసంలో హత్యరాలలో వైభోగం

**- త్రేతేశ్వర స్వామిని దర్శించుకున్న క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్**

**- గిరి ప్రదర్శనలో భక్తుల కోలాహలం**



**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ :** కార్తీకమాసం మూడో సోమవారం నాడు హత్యారాల త్రేతేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సోమవారం నాడు క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక సోమవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారి దర్శనానికి పోటెత్తారు. ఈ సందర్భంగా కోనేటిలో భక్తులు హారతులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక హారతి కర్పూర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి గిరి ప్రదర్శనలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్తీక సోమవారం కావడంతో ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటులు చేసి ఈ ఒక్కరికి స్వామివారి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకున్నారు.





# రేపు మదనపల్లెలో వైకాపా ఆధ్వర్యంలో ప్రజాఉద్యమం ర్యాలీ

**- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి - జయప్రదం చేయాలని చిప్పిలి మల్లికార్జున రెడ్డి పిలుపు**

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీపీ విధానం, ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా రేపు అనగా (బుధవారం) మదనపల్లి వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ప్రజాఉద్యమం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్సీపీ ఆర్టీఐ మండల రూరల్ అధ్యక్షులు,మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం అయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించేగొప్పసంకల్పంతో17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. అందులో కొన్ని కళాశాలలు పూర్తయి అడ్మిషన్లు జరిగాయ



న్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెడికల్ కళాశాల నిర్మాణాలను నిర్లక్ష్యం చేసిందని,పిపిపి విధానాన్ని అమలు చేసి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులు అప్పగించి పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు కుట్రలు పన్నుతోం దన్నారు. దీనిపై వైసిపీ అధిష్టానం రాష్ట్రవ్యాప్తంగా కోటిసంతకాల సేకరణ,రచ్చబండ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ వైద్య కళాశాల విషయంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును ప్రజలకు వివరిస్తున్నామన్నారు. మదనపల్లి నియోజకవర్గం లో ఇంచార్జినిస్సార్‌అహ్మద్‌ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఓ ఉద్యమంలో సాగిందని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఆయన పోరాటం ప్రశంసనీయమని కొనియాడారు. అదే విధంగా రేపు మదనపల్లి పట్టణంలో ఉదయం 10 గంటలకుమొదలయ్యేప్రజాఉద్యమంశాంతియుత ర్యాలీకి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవు తారని,కావున వైఎస్ ఆర్సిపి శ్రేణులు, ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# నష్టపరిహారమైనా చెల్లించండి,భూములైనా తిరిగి ఇవ్వండి

**- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు - జిల్లా కలెక్టరుకు ముదివేడు రిజర్వాయర్ నిర్వాసిత రైతుల వేడుకోలు**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నష్టపరిహారం ఇస్తారా లేదా భూములు వెనక్కు ఇస్తారా? అని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కు ముదివేడు రిజర్వాయర్ నిర్వాసిత రైతుల వేడుకోలు,నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కోసం రైతుల దగ్గర తీసుకున్న భూములకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా గత ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపట్టిందన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి పార్టీలు రైతులకు అన్యాయం చేస్తున్నారని అనేక ప్రకటనలు చేశారని,అధికారంలోకి వచ్చి దాదాపుగా 20 నెలలు అవుతున్న ఇప్పటివరకు ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కారణంగా ముంపుకు గురవుతున్న గ్రామాల అభివృద్ధి గురించి గానీ,రైతులకు నష్టపరిహారం గురించి గానీ ఒక్క ప్రకటన కూడా చేయలేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో ఆర్ అండ్ ఆర్ కార్యాలయం ,ఇరి




గేషన్ కార్యాలయం, సెక్రటరేట్ లో అధికారులను,జిల్లా అధికారులను కలిసి విన్నవించిన ఫలితంగా 27 మంది రైతులకు నష్టపరిహారం చెల్లించారు తప్ప మిగిలిన వారి గురించి ఎలాంటి ప్రస్తావన చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారులు, హంద్రీ నీవా ప్రాజెక్టు అధికారులు,రెవెన్యూ అధికారులు ఒకరిపై ఒకరు నెపం వేసుకొంటూ ప్రజలను ముంచేశారని,అధికారుల ఘనకార్యనికి కొత్తపల్లి,దిగువ శీతివారిపల్లి గ్రామాలు ప్రజలు ప్రస్తుతం నడవడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపరిహారం చెల్లించాలని, రైతుల మీద ఆధారపడి ఉన్న వ్యవసాయ కూలీలకు పరిహారం చెల్లించాలి,నిర్వాసితులు అందరికీ ఇళ్ల స్థలాలుకేటాయించి,నిర్మించిఇల్లు నిర్మించి ఇవ్వాలని,లేకుంటేరైతులకు భూములు తిరిగి ఇచ్చేయాలి అని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ మధుసూదనరావుకు వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుసుధీర్‌కుమార్ ముది వేడు రిజర్వాయర్ నిర్వాసితులు శ్రీనివాసులు ,రాజేష్,వెంకట రెడ్డి, నరసింహులు,సదాశివరెడ్డి పాల్గొన్నారు.